తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
15 డిసెంబర్ 2025
పేజీలు : 08



# సర్పంచ్ ఎన్నికలు హోరాహోరి

- గెలిచిన గ్రామాల్లో సంబరాలు




సారంగాపూర్, డిసెంబర్14 (జనం సాక్షి) : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం గ్రామ పంచాయతీలో ఆదివారం నిర్వహించిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన గ్రామాలు ఆడెల్లి గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి దండు సాయన్న ,జామ్ గ్రామ సర్పంచిగా కరిపే విలాస్(బిజెపి),సారంగాపూర్ కోనేరు భూమన్న(కాంగ్రెస్), యాకర్పల్లి స్వతంత్ర అభ్యర్థి వడ్లకొండ నవీన్, బీరవెల్లి సర్పంచ్ బ్యాగారి గంగవ్వ ఎల్లన్న (బిజెపి), కౌట్ల బి గ్రామ సర్పంచ్ బల్గురి అజయ్(బిజెపి), స్వర్ణ గ్రామ సర్పంచ్ కొత్తింటి మల్లేష్, గోపాల్పేట గ్రామ సర్పంచ్ మంతెన గంగారెడ్డి (బిజెపి), ఆలూరు గ్రామ సర్పంచ్ ఈర్ల చిన్నయ్య, తాండ్ర గ్రామ సర్పంచ్ కొప్పుల వెన్నెల నరసయ్య, చించోలి యం గ్రామ సర్పంచ్ దాసరి లక్ష్మణ్, పొట్టియా తండా సర్పంచ్ జాదవ్ కైలాష్ (కాంగ్రెస్), దుప్య తండా సర్పంచ్ చవాన్ గోపాల్ (కాంగ్రెస్), హనుమాన్ తండా సర్పంచ్ పవర్ పుష్పలత, సోనాపూర్ తాండ సర్పంచ్ రాందాస్, కుప్టి గ్రామ సర్పంచ్ పవర్ అరుణ కైలాష్, నాగపూర్ తండా సర్పంచ్ జాదవ్ ప్రకాష్, రవీంద్ర నగర్ తాండ సర్పంచ్ జాదవ్ దిలీప్ ఘన విజయం సాధించారు. ఉదయం నుంచి ఉత్కంఠభరితంగా సాగిన పోలింగ్ అనంతరం జరిగిన లెక్కింపులో వీరు ప్రత్యర్థులపై మెజారిటీ సాధించి గెలుపొందారు. విజయం సాధించిన వెంటనే గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. గ్రామస్థులు, మద్దతుదారులు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

# వరంగల్ జిల్లాలో 88.11శాతం పోలింగ్

- జిల్లాలోని ప్రశాంతంగా పోలింగ్.. ఎన్నికల ఫలితాలు..
- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే హవా
- మొదటిసారిగా ఓటెత్తిన యువకులు



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 14 (జనం సాక్షి): పంచాయితీ సంగ్రామంలో భాగంగా రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలోని నాలుగు మండలాల్లో పంచాయతీ ఎన్నికలు 88.11శాతం ఓటింగ్ శాతం నమోదు కాదా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టి ప్రశాంత వాతావరణంలో హరిత కేంద్రాల ద్వారా జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించారు.

వార్త మెయిన్ 12లో

# కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులు

- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించండి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట, డిసెంబర్ 14 (జనం సాక్షి) : గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.



వార్త మెయిన్ 7లో

# నియంత్రించే అధికారులే కొమ్ము కాస్తున్నారా?

- అద్దె సర్టిఫికెట్ల షాపులపై చర్యలు శూన్యమేనా...!
- 'మెడికల్ మాఫియా' తెర వెనుక ఉన్నదెవరు...?
- చర్యలు లేకుండా మామూ'ళ్ళు' లుగా తీసుకుంటున్న అధికారులు....
- పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్యమే... ప్రజల పాలిట శాపమా...?
- మెడికల్ మాఫియా పై ఇంటిలిజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం....






నామమాత్రపు తనిఖీల్లో ఆంతర్యం ఏమిటో..?

మంగపేట డిసెంబర్ 14(జనంసాక్షి) : గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి ప్రజలే టార్గెట్ గా కొందరు (ఫార్మసీ) అద్దె సర్టిఫికెట్ మెడికల్ షాపుల నిర్వాహకులు విద్యా అర్హతలకు సంబంధం లేకుండా ఇష్టానుసారంగా షాపులను నెలకొల్పి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే లాభార్జన ధ్యేయంగా వారు వ్యవహరిస్తున్న తీరు కలవరపరుస్తుంది. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులే మామూ'ళ్లు' లుగా తీసుకుంటున్న తీరు పలు రకాల అనుమానాలకు తావిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా మెడికల్ మాఫియా పై వరుస కథనాలు బయటికి వస్తున్న తరుణంలో అధికారులు తూతూ మంత్రంగా నామమాత్రపు తనిఖీలు చేయటంలో ఆంతర్యం ఏమిటో అని ప్రజలు బహిర్గతంగా చర్చించుకుంటున్నారు. ఈ మెడికల్ మాఫియా తెర వెనుక ఉన్న వ్యక్తి ఎవరని..? అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవడంలో జాప్యం చేయడంలో ఆంతర్యం ఏమిటని అధికారుల తీరుపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్త పరుస్తున్నారు. అసలు ఈ మాఫియాకు సంబంధిత అధికారులే కొమ్ముకాస్తున్నారా...? అనే కోణంలో కూడా ఆలోచించవలసి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 20 నుండి 30 సంఖ్యలో మెడికల్ షాపులు ఉండగా అందులో కేవలం ' సింగిల్ డిజిట్ ' లోనే ఫార్మసిస్ట్ సర్టిఫికెట్ నిర్వాహకులే నిర్వహించడం జరుగుతుందని మిగతావి కేవలం ఫార్మసీ చేసినటువంటి వారి పేరుపై ఉన్న సర్టిఫికెట్ లను మెడికల్ షాపులలో నెలకొల్పి అనార్హులే మెడికల్ షాపులను నిర్వహిస్తున్నారని సమాచారం.. ఈ తతంగమంతా కొన్ని ఏళ్లుగా నడుస్తున్న కూడా అధికారుల కండ్లకు కనిపించలేదా అని ప్రజలు బహిర్గతంగా ఆరోతీస్తున్నారు. ఇలా మెడికల్ షాపులు నిర్వహించే విద్యార్హతలు లేకుండా షాపులు నెలకొల్పి ప్రజల ప్రాణాలతో చెలగాటాలు ఆడే హక్కు ఎవరిచ్చారని అలాంటి మెడికల్ షాప్ నిర్వాహకలను నియంత్రించే అధికారులే ఇలా కొమ్ము కాస్తే ఎలా అని ప్రజలు తీవ్రస్థాయిలో అధికారుల తీరుపై మండిపడుతున్నారు. అలాగే కొందరు మెడికల్ షాపుల నిర్వాహకులు లాభార్జనే ధ్యేయంగా జనరిక్ మెడిసిన్ లను సైతం గుట్టుచప్పుడుగా అమ్మకాలు చేస్తూ ఇవే మెడిసిన్ మంచిగా పని చేస్తాయని అమాయక ప్రజలకు చెప్పుతూ బ్రాండెడ్ మందుల స్థానంలో జనరిక్ మెడిసిన్ అంటకడుతూ బ్రాండెడ్ మందుల ధరలను చెబుతున్నారు. ఈ మందుల ను తీసుకున్నవారికి కనీసం బిల్లులు కూడా ఇవ్వకపోవడం మెడికల్ షాపు నిర్వాహకులు చెప్పిందే రేటుగా అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు కూడా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి తతంగాలు జరుగుతున్న కూడా కనీసం పర్యవేక్షించే అధికారులు సైతం ఈ మెడికల్ మాఫియాకు కొమ్ము కాయడం ఏంటి అని అధికారుల తీరులపై తీవ్రంగా మండిపడుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా పర్యవేక్షించే అధికారులు తమ విధుల పట్ల అంకిత భావంతో పనిచేసే ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే అద్దె సర్టిఫికెట్ లతో కనీస విద్యార్హత లేకుండా నిర్వహిస్తున్నటువంటి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొని మళ్లీ అట్టి షాపు నిర్వాహన జరగకుండా పూర్తిగా మూసివేసే విధంగా ప్రక్షాళన చేయవలసిందిగా ప్రజలు వేడుకుంటున్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం సీపీ



**బెల్లంపల్లి, డిసెంబర్ 14, (జనం సాక్షి)**రామగుండం పోలీస్ కమిష నరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్, వేమనపల్లి, తాళ్ళగురిజాల, నెన్నెల మండలంలో జరుగుతున్న గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి గ్రామపం చాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుపై పోలీసు కమిషనర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి పూర్తయ్యే వరకు పూర్తి అప్రమత్తతతో ఉండాలని కమిషనర్ అధికారులకు సూచన సలహాలు అందజేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉందని, ప్రజలు శాంతియుతంగా సహకరించాలని, గెలుపు, ఓటముల విషయంలో ఎవరూ ఉద్రిక్తతలకు లోనుకాకుండా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భద్రతా చర్యలు కొనసాగుతాయని సీపీ తెలిపారు. ఆయన వెంట మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, నెన్నెల ఎస్సై కే ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం సీపీ



**మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 14 (జనంసాక్షి)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని వేమనపల్లి మండలంలో జరుగుతున్న గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ తాళ్ల గురజాల, నెన్నెల లో రెండవ విడత జరుగుతున్న గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరు పై పోలీసు కమిషనర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మరియు ఫలితాల వెల్లడి పూర్తయ్యే వరకు పూర్తి అప్రమత్తతతో ఉండాలని కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉందని, ప్రజలు శాంతియుతంగా సహకరించాలని, గెలుపు, ఓటముల విషయంలో ఎవరూ ఉద్రిక్తతలకు లోనుకాకుండా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భద్రతా చర్యలు కొనసాగుతాయని సీపీ తెలిపారు.సిపి తో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ నేన్నెల ఎస్ ఐ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# నీ,, సొగసు చూడతరమా!



**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసా క్షి):** ఈ చిత్రంలోకనిపిస్తున్న పక్షి పేరు ప్లం హెడేఢ్ పారకీట్ తెలుగులో చిలుక అనే పేరు, నీ సొగసు చూడ తరమా అన్నట్టుగా ఓ గడ్డి చెట్టుపై వాలి విత్తనాలను తింటూ తన అందాలతో రాజసాన్ని ప్రదర్శిస్తుంది. ఇవి ముప్పై మూడు సెంటీమీటర్ల పొడవు కలిగి ఉండి మెడ చుట్టూ ఎరుపురంగు, మిగతా పసుపు, నలుపు, ఆకుపచ్చ రంగుల్లో ఉండి నీలిరంగులో పొడవాటి తోకతో ఈ చిలుక బలే అందంగా కనిపిస్తుంది. ఇవి అడవుల్లో, ఇంకా పట్టణ ప్రాంతాల్లో అప్పుడప్పుడు కనిపిస్తుంటాయి. ఇవి అడవుల్లో దొరికే వివిధ రకాల చెట్లపై దొరికే పండ్లు, కొన్ని గడ్డి జాతుల విత్తనాలను తింటాయి. శీతాకాలంలో గుంపులు గుంపు లుగా సంచరిస్తూ తమ అందాలను కనువిందు చేస్తుంటాయి. ఇవి ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో ఎక్కువగా కనిపిస్తుంటాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ తెలిపారు. ఇవి చిలుక జాతిలో ఒక రకమని ఆయన అన్నారు.

# రంగయ్యపల్లి సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్‌పై అనుమానాలు

### రీకౌంటింగ్‌కు డిమాండ్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆగ్రహం



**భీమదేవరపల్లి డిసెంబర్ 14 (జనం సాక్షి) :**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం పరిధిలోని రంగయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్‌లో తీవ్ర అవకతవకలు జరిగాయని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎలబోయిన రోజా ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్రామ సర్పంచ్ పదవి జనరల్ మహిళకు కేటాయించగా గ్రామంలో మొత్తం 1554 మంది ఓటర్లు ఉండగా అందులో 1210 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 11వ తేదీన పోలింగ్ ముగిసిన అనంతరం కౌంటింగ్ నిర్వహించారని అయితే కౌంటింగ్ కేంద్రంలో నిబంధనల ప్రకారం ఒక్క అభ్యర్థి లేదా ఒక్క ఏజెంట్ మాత్రమే ఉండాలని ఆర్వో ముందుగా చెప్పారని గుర్తు చేశారు. అయితే కౌంటింగ్ జరుగుతున్న సమయంలో పలుమార్లు కరెంట్ సరఫరా నిలిచిపోయిందని అదే సమయంలో ఓట్ల లెక్కింపులో గోల్‌మాల్ జరిగి ఉండవచ్చన్న అనుమానాలు బలంగా ఉన్నాయని రోజా పేర్కొన్నారు.
అధికారికంగా ప్రకటించిన ఫలితాల ప్రకారంరేణుక -9 ఓట్లుఎలబోయిన రోజా - 565 ఓట్లుదాసరి శ్రీలత - 6 ఓట్లుమండల రజిత - 602 ఓట్లుయామ స్వరూప - 2 ఓట్లుతిరస్కరణ - 17నోటా - 9 ఓట్లుఈ ఫలితాలు అనుమానాస్పదంగా ఉన్నాయని అందుకే రీకౌంటింగ్ చేయాలని తమ కౌంటింగ్ ఏజెంట్ ఆర్వోను కోరగా మీరు ఏజెంట్ కారు%ొ% అభ్యర్థి స్వయంగా కోరితేనే రీకౌంటింగ్ చేస్తాం అంటూ సమాధానం ఇచ్చారని రోజా ఆరోపించారు. ఆ క్రమంలో తమ ఏజెంట్ ఆమెను పిలిచేందుకు వెళ్లిన కొద్ది సమయంలోనే ఫలితాలను ప్రకటించారని ఇది ప్రజాస్వామ్యానికి అవమానమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రీకౌంటింగ్‌పై పట్టుబట్టిన తమకు కోర్టులో చూసుకోండి అంటూ ఆర్వో,ఎంపీడీవో సూచించడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. ఈ వ్యవహారంలో నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై వేటు వేయాలని కౌంటింగ్‌లో పాల్గొన్న అధికారులనువెంటనే సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపిన రోజా, రీకౌంటింగ్ చేయకపోతే సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ప్రజా సంఘాలను కలుపుకుని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో, ధర్నాలు చేపడతామని స్పష్టం చేశారు. ఇది ప్రజల ఓటు హక్కు పై జరిగిన దాడి. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు. ఈ మావేశంలో గ్రామానికి చెందిన షేక్ మౌలానా,సహద్దుల్లా, లాలు,రహీమా, కరీంబీ,రంజాన్ బీ, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

## ఓటేసి వచ్చి గుండెపోటుతో వృద్ధురాలు మృతి



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 14 (జనం సాక్షి)** పోలింగ్ బూత్ లో ఉత్సా హంగా ఓటు వేసి వచ్చి ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మృతురాలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం వంచనగిరి గ్రామానికి చెందిన వృద్ధురాలు నసీమా బేగం (69) ఆదివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులో ఉదయం 10 గంటలకు ఓటు వేసి ఇంటికి వచ్చింది. అయితే గుండెపోటు కారణంగా తీవ్ర అస్వస్థతకు గురైనటువంటి వృద్ధురాలను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ మృతి చెందింది. తిరిగి మృతురాలని స్వగ్రామ మైనటువంటి వంచనగరికి తీసుకురావడంతో పలువురు గ్రామస్తులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతురాలికి ముగ్గు రు కుమారులు ఒక కూతురు ఉంది.

## చల్లా ధర్మారెడ్డిని కలిసిన వెంకటేశ్వర్లపల్లి నూతన పాలకవర్గం.లి

**నడికూడ, డిసెంబర్ 14 (జనం సాక్షి):**మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో నడికుడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామ సర్పంచిగా భారీ మెజారిటీతో గెలిచిన పెండ్యాల మహేందర్ రెడ్డి,వార్డు సభ్యులు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కు పుష్పగుచ్చం అందచేసి తమ గెలుపుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మీ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం తెలియచేశారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నూతన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ మందోటి రాజు, వార్డు సభ్యులు ఇందుజ,చికిల సునీత,గాజుల వెంకటేష్,గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ తదితరులు పాల్గొన్నారు.



## ఓట్లేయడానికి వచ్చిన వృద్ధులకు సేవలు



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 14(జనం సాక్షి)** వరంగల్ జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ఆదివారం నిర్వహించిన పలు పోలింగ్ కేంద్రాల వద్ద సంబంధిత సహాయక సిబ్బంది సేవలు బాగున్నాయి. ప్రధానంగా ఓటింగ్కు వచ్చినటువంటి వృద్ధులు వికలాంగులు చేతకాని వాళ్లకు అక్కడ ఏర్పాటు చేసినటు వంటి వీల్ చేర్ల ద్వారా పోలింగ్ బూతుల్లోకి తీసుకెళ్లి వారిని క్షేమంగా ఓటు వేయించి తీసుకురావడం జరిగింది. ప్రధానంగా సంగం లేదు మండలం కాపుల కనపర్తి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల వద్ద వృద్ధులను వీల్ చైర్ల ద్వారా తీసుకొచ్చి చేతుల ద్వారా ఎత్తుకొని పోలింగ్ బూతుల లోపలికి ఎత్తుకెళ్లి క్షేమంగా ఓటు వేయించి తిరిగి తీసుకొచ్చినటువంటి పరిస్థితి కనిపించింది. పోలింగ్ బూతుల వద్ద సంబంధిత సేవకులు నిరంతరం అప్రమత్తంగా ఉండటమే కాకుండా ఎవరికి ఎలాంటి సేవలు కావాలన్న వారు దగ్గరుండి మరి సేవలందించారు. దాదాపు అన్ని పోలింగ్ స్టేషన్లో వద్ద ఇలాంటి పరిస్థితి కనిపించింది.

## కొత్తగూడెంలో కొత్త ఓటర్ల సంబరాలు



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 14 ( జనం సాక్షి)** వరంగల్ జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా ఆదివారం కొత్త ఓటర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంగం మండలం కొత్తగూడెం గ్రామంలో కొత్తగా వచ్చిన ఓటర్లు మహంకాళి శిరీష, ఎనపోతుల కీర్తన, వాసం శ్రీజ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజ్యాంగం తమకు కలిగించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నట్లు చేసుకున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో తాము మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషంగా ఉందని తాము సరైనటువంటి అభ్యర్థికే ఓటు వేసి తమ ఓటును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఓటు అనే ఆయుధం తమకు ఉండడం వల్ల పోలింగ్లో పాల్గొనే అదృష్టం కలిగిందని వారు స్పష్టం చేశారు.

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట, డిసెంబర్ 14(జనం సాక్షి):** గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారంమండలంలోని లింగగిరి, బాపునగర్, శంకరం తండ, అమీనాబాద్, పత్తి నాయక్ తండ, సూర్యపేట తండా,గొల్లపల్లి, ఖాదర్ పేట, జల్లి, ఎల్లయ్యగూడెం, చెరువుకొమ్ము తండా, బోడమాణిక్యం తండా, 16 చింతల తండా, పుల్లయ్యబోడు తండ,బోజేర్వు, పాపయ్యపేట, ధర్మ తండా, తిమ్మరాయిన్ పహాడ్, జోజిపేట నారాయణ తండా, జీడిగడ్డ తండా, ఉప్పరపెల్లి కాల్ నాయక్ తండ, కోనాపురం, లింగాపురం, అక్కల్ చెడ,చెన్నారావుపేట గ్రామాలలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తిస్తూ వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతు ందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు మొగిలి వెంకట్ రెడ్డి, తప్పెట రమేష్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, గ్రామాలలోని మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, గ్రామాలలోని సర్పంచ్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటాం



## బిఆర్ఎస్ జిల్లా నాయకుడు అక్కెనపల్లి బాలరాజు

## గెలిచిన బిఆర్ఎస్ వార్డు సభ్యులకు ఘన సన్మానం

**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 14 ( జనం సాక్షి ) :** గ్రామపంచాయతీ ఎన్ని కల్లో గెలుపు ఓటమిలు సహజ మని, గెలిచినా, ఓడిన బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారాని కి ఎల్లవేళలా కృషి చేస్తూ ముందుంటామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీటీసీ అక్కెనపల్లి బాలరాజు అన్నారు.మండలంలోని తాటికొండ గ్రామం లో ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త ల సమావేశం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అక్కినపల్లి బాలరాజు మాట్లాడు తూ గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజా తీర్పు ను గౌరవిస్తున్నామని అన్నారు.12వార్డులలో నాలుగు వార్డులు బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుచుకోవడం జరిగిం దని అన్నారు.ఓడిన గెలిచిన బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులే మాకు ముఖ్యమని అన్నారు. వారి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మాకు దొరల,భూస్వాముల బలం లేకున్నా ప్రజ బలం ఉందనిఅన్నారు.త్వరలోనే ఉపఎన్నికలు రాబోతున్నా యని, బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే గెలుపొందడం జరుగుతుందన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో జనరల్ ఎన్నికలు కూడా రాబోతున్నాయని అప్పుడు కెసిఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజా సమస్యల పరిష్కారంలో ముం దుంటామన్నారు. అనంతరం జిట్టగూడం గ్రామపంచా యతీ నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచు ను, ఉప సర్పంచ్ ను, వార్డు సభ్యులను, తాటికొండ గ్రామంలో గెలుపొందిన బిఆర్ఎస్ వార్డు సభ్యులను శాలువాల తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిట్టగూ డెం గ్రామ నూతన సర్పంచ్ బానోతు బాలు నాయక్, తాటికొండ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్, కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి మారపాక కవిత మనోహర్,వార్డు సభ్యులు నీల మధు శ్రీనివాస్, కుమా ర్, బొల్లం శోభ, మారపాక అశోక్, నాయకులు మేకల మల్లేశం, జయపాల్ నాయక్, నీల కుమార్, సత్యం, వెంకన్న, కొంబోజు గొరేష్, మారపాక ప్రశాంత్, అనిల్, సాంబయ్య, ఉబ్బని రాజు, మల్లేష్, బండ సంపత్, కిష్టయ్య, వెంకట్ నర్సు, రవి, శ్రీనివాస్, ప్రవీణ్,అక్కెన పెల్లి ఉప్పలయ్య,పరుశరాములు,గుగులోతు సమ్మన్న, నర్సింహులు, యాదగిరి, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడులు



**మంగపేట డిసెంబర్ 14(జనంసాక్షి)** మండలంలోని బోరు నర్సాపురం గ్రామంలో అయ్యప్ప స్వామి సన్నిధానంలోకి వెళ్ళుటకు దీక్షలు చేపట్టిన అయ్యప్ప మాలదారులు ఆదివారం స్థానిక రామాలయంలో అత్యంత వైభవంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. 41 రోజుల పాటు నియమ, నిష్టలతో కఠిన దీక్షలు చేసి, తమ కుటీరంలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించిన అయ్యప్పలు ఆదివారం ఉదయం స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి పరవశం నడుమ వైభవముగా ఇరుముడి కార్యక్రమాన్ని కొనసాగించారు. గురు స్వాములు కున్నం వెంకటరెడ్డి, బండపెల్లి రవి, శివకేశవులు తదితరుల ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకు ఇరుముడులు కట్టారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బంధువులు, మిత్రులతో ఆలయం ప్రాంగణ అధ్యాత్మిక శోభతో కోలాహలంగా మారింది.

# ముస్త్యాలపల్లి గ్రామం నా జెండా అభివృద్ధే ఎజెండా

## సర్పంచ్ అభ్యర్థి మేకమల్ల వెంకటేష్



**నడికూడ, డిసెంబర్ 14 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా నడికూడ మండలం ముస్త్యాలపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకమల్ల వెంకటేష్ గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. గ్రామ అవసరాలు, సమస్యలు వాటికి పరిష్కారాన్ని ఓటర్లకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వినూత్న రీతిలో ఒక ఎజెండా తయారుచేసి, తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నారు. గ్రామంలో విద్యావంతుడైన నాయకుడిగా వివిధ సమస్యలపై అధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే వాడిగా గ్రామంలో వెంకటేష్ కు పేరు ఉంది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో స్మార్ట్ పరిపాలన దిశగా కృషి చేస్తానని గ్రామ మౌలిక అవసరాలైన గ్రామ పౌరుల భద్రతకు సీసీ కెమెరాలు, పరిశుభ్రత, పచ్చదనం, పాఠశాల అభివృద్ధి, వ్యవసాయ కూలీలకు ఆదాయ మార్గాలు, ప్రతినెల గ్రామసభ నిర్వహించి సమస్యల పరిష్కారానికి అందరి సహకారం తీసుకుంటానని, గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, పాలకుడిగా కాక సేవకుడిగా గ్రామ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

# అభివృద్ధికి కోసం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి



**నడికూడ, డిసెంబర్ 14 (జనం సాక్షి):** గ్రామాలలో అభివృద్ధి నిరంతరం కొనసా గాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని వరంగల్ కుడా చైర్మన్ ఇన గాల వెంకటరామిరెడ్డి పిలు పునిచ్చారు. ఆదివారం రో జున గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత ప్రచారం లో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో అభ్యర్థుల తరఫున ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇనగాల మాట్లాడుతూ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని, అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి ఆటంకం లేకుండా కొనసాగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మహాముత్తారం డిసెంబర్ 14 (జనం సాక్షి)** టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక. ఆదివారం మండలంలోని స్తంభ ంపల్లి, (పి పి)గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ జాడిపల్లె పోశయ్య కాంగ్రెస్ పార్టీలో గ్రామ శాఖ అధ్యక్షులు జంగిడి రాజేష్, మాజీ సర్పంచ్ జాడి రాజయ్య ఆధ్వర్యంలో చేరిక అయినట్లు వారు తెలిపారు.వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ సర్పంచులు, జాడి రాజయ్య, మెరుగు పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అడెల్లి గ్రామ సర్పంచ్‌గా దండు సాయన్న విజయ



**డిసెంబర్ 14 (జనం సాక్షి)** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని ఆడెల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం నిర్వహించిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో దండు సాయన్న సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ఉదయం నుంచి ఉత్కంఠభరితంగా సాగిన పోలింగ్ అనంతరం జరిగిన లెక్కింపులో ఆయన ప్రత్యర్థులపై మెజారిటీ సాధించి గెలుపొందారు. దండు సాయన్న విజయం సాధించిన వెంటనే గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. గ్రామస్థులు, మద్దతుదారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని దండు సాయన్న ఈ సందర్భంగా తెలిపారు. ఆడెల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు గ్రామ ప్రజల సహకారం తీసుకుంటూ పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# పంచాయతీ పోలింగ్ ప్రశాంతం



**బెల్లంపల్లి, డిసెంబర్ 14, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గంలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆదివారం జరిగిన ఎన్నికల్లో 1,37 382 ఓటర్లకు గాను 1,08,808 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా 79.2 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ నిర్వహణ కోసం బెల్లంపల్లి నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో 996 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 7 గంటల కు పోలింగ్ మొదలైంది. 7 నుంచి 9 గంటలకు 21.52, 9 నుంచి 11 గంటల వరకు 56.44, 11నుంచి పోలింగ్ ముగిసే వరకు 79.2 శాతం పోలింగ్ నమోదయింది. బెల్లంపల్లి మండలంలో 23464 ఓట్లకు గాను 17500 ఓట్లు పోలయ్యి 74.58 పోలింగ్ శాతం నమోదు అయింది. భీమినీ మండలంలో 11529 ఓట్లకు గాను 10364 ఓట్లు పోలయ్యి 89.9 శాతం పోలింగ్ నమోదు అయింది. కన్నెపల్లి మండలంలో 14781 ఓట్లకు గాను 12100 ఓట్లు పోలయ్యి 81.86 శాతం పోలింగ్ నమోదు అయింది. కాసిపేట మండలంలో 25399 ఓట్లకు గాను 19740 ఓట్లు పోలయ్యి 77.72 శాతం పోలింగ్ నమోదు అయింది. నెన్నెల మండలంలో 19371 ఓట్లకు గాను 16913 ఓట్లు పోలయ్యి 87.31 శాతం పోలింగ్ నమోదు అయింది. తాండూర్ మండలంలో 27727 ఓట్లకు గాను 19040 ఓట్లు పోలయ్యి 86.6 పోలింగ్ నమోదు అయింది. వేమనపల్లి మండలంలో 15081 ఓట్లకు గాను 13151 ఓట్లు పోలయ్యి 87.2 శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికలను పురస్కరించుకొని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ వేమనపల్లి, నెన్నెల మండలాల్లో లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి కుమార్ దీపక్ నియోజవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటింగ్ సరళి తెలుసుకున్నారు.

## ఫలితాల వెల్లడి పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి.

## మంచిర్యాల డీసీపీ భాస్కర్



**బెల్లంపల్లి, డిసెంబర్ 14, (జనంసాక్షి)**బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని బెల్లంపల్లి మండలంలోని కాసిపేట్, పాత బెల్లంపల్లి, చాకాపల్లి, చంద్రవెల్లి గ్రామాలలోని ఎన్నికల సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ భాస్కర్ పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా, శాంతి యుత వాతావరణంలో సర్పంచ్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ విధులు కొనసాగాలని, శాంతి భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు.

# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 14, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 359వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం కొండబత్తిని రఘురాం జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించామన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు కొండబత్తిని అమ్మ ఒడి సభ్యులు ( చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.




# స్థానిక ఎన్నికల నియమాలను పాటించాలి: సిఐ ఆఫ్ పోలీస్ సి హెచ్ రమేష్



**నెరడిగొండ డిసెంబర్14 (జనం సాక్షి):**స్థానిక ఎన్నికలపోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించాలని,ఎన్నికల తర్వాత అదే రోజు విజయోత్సవ ర్యాలీలు చేయరాదు,సంబంధిత అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజు నిర్వహించుకోవాలి.విజయ అనంతరం అదే రోజు టపాకాయలు పేల్చారాదు, పోలీసు లు సూచించిన నియమాలను పాటించాలని సిహెచ్ రమేష్ సిఐ ఆఫ్ పోలీస్ ఇచ్చోడ సర్కిల్ తేలిపారు.ఆదివారం రోజున పంచాయతీ ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని,ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు.పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు ,వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు,పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. వాట్సాప్ నందు సోషల్ మీడియా నందు ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకుతెలియజేయాలని, గొడవలకు, అల్లర్లకుపాల్పడకూడదు.ఎన్నికలు పూర్త యిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహిం చరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలి.విజయోత్సవ ర్యాలీలలో టపాకాయలు పేల్చరాదు. సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల పట్ల ధైర్యం నమ్మకం పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలతో విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు.

# అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి



**నస్పూర్(జనంసాక్షి):**అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం ఎస్సీ సంఘం లోని ప్రతి ఒకరు కృషి చేయాలని ఎస్సీ సంక్షేమ సంఘం మంచిర్యాల కార్పొరేషన్ ముఖ్య నాయకుల సమావేశంలో ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింజుపల్లి నర్సింగ్ అన్నారు.శ్రీరాంపూర్ ఎయిమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నిర్వహించిన సమావేశంలో సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ మహనీయుల సిద్ధాంతాలను,పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని సభ్యులు ముందుకు సాగాలని అన్నారు.భూ భౌగోళికంగా అన్ని సౌకర్యాలు కలిగిన హైదరాబాద్ ను దేశ రెండవ రాజధానిగా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని,ఎస్సీ సంక్షేమ కోసం ప్రత్యేక ఎస్సీ కార్పొరేషన్ బోర్డ్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎస్సి సంక్షేమ భవనం ఏర్పాటు చేసుకోవడం కోసం స్థలాన్ని కేటాయించాలని జిల్లా లోని ఎమ్మెల్యేల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఇవ్వన్నీ సాధించడం కోసం జిల్లాలో సంఘం సిద్ధాంత పరంగా నిర్మాణం కావాలని అందుకు గ్రామ,పట్టణ, మండల ,నియోజకవర్గ కమిటీలను నిర్మించి జిల్లా కమిటీ పటిష్టపరచడం కోసం సంసిద్ధులై ముందుకు సాగాలని తెలిపారు.సమావేశంలో మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షుడిగా శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన జక్కే మొగిలి ని సభ్యులు ఏకగ్రీ వంగా ఎన్నుకోన్నారు.ఈ సమావేశంలో మంచిర్యాల నియోజక వర్గ అధ్యక్షుడు గుమ్మడి శ్రీనివాస్,నస్పూర్ మున్సిపాలిటీ ఏరియా అధ్యక్షులు పర్లపెల్లి సారయ్య ,శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు పుట్ట రవి తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి విజయం



**సారంగాపూర్, డిసెంబర్ 14 (జనం సాక్షి)** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామ పంచాయతీలో ఆదివారం నిర్వహించిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో దండు రాథోడ్ ప్రతాప్ సర్పంచ్గా , రాథోడ్ వీరేందర్ విజయం సాధించారు. ఉదయం నుంచి ఉత్కంఠభరితంగా సాగిన పోలింగ్ అనంతరం జరిగిన లెక్కింపులో ఆయన ప్రత్యర్థులపై మెజారిటీ సాధించి గెలుపొందారు. విజయం సాధించిన వెంటనే గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. గ్రామస్థులు, మద్దతుదారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు గ్రామ ప్రజల సహకారం తీసుకుంటూ పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు

# పోలింగ్ కేంద్రాల వద్ద పచ్చని ప్రచారం



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 14 (జనం సాక్షి)**వరంగల్ జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా ఆదివారం సంగెం మండల కేంద్రంలో స్థానిక మండల తాసిల్దార్ రాజకుమార్ ఆధ్వర్యంలో పచ్చని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సిబ్బందితో కలిసి పోలింగ్ బూతుల వద్ద పచ్చని కూరగాయలు ఆకు కూరలు ఆరోగ్యానికి శ్రేయస్కరం, పచ్చని పండ్లు ఆరోగ్య దాయకం. ఆకుకూరలు తిందాం ఆరోగ్యంగా ఉందాం, నిజం నిప్పులాంటిది ఓటు వజ్రం లాంటిది అనే స్లొగన్స్ తో కూడిన పోస్టర్లను పెట్టి ప్రచారం నిర్వహించారు. ఈ వినూత్న ప్రచారాన్ని చూసిన ఓటర్లు ఆసక్తిగా ఆ స్టాల్ వద్ద తిలకించారు. ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తినాలనే ఆలోచనలో ఓటర్లు చైతన్యవంతులయ్యారు.

# చలిమంటల వెచ్చదనంలో

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 14 (జనం సాక్షి)**రోజురోజుకి చలి తీవ్రత పెరుగుతుంది.. గజగజ వణుకు పుడుతుంది.. తూర్పున తెలతెలవారుతున్న పొద్దెక్కి పోతున్న.. కప్పుకున్న దుప్పట్లో ఇంకా కాసేపు ఉండాలనిపిస్తుంది. కానీ ఉదయాన్నే రోజువారి పనుల కోసం బయటికి వచ్చేవాళ్ళు కాసేపు చలిని తట్టుకునేందుకు అక్కడే ఉన్నటువంటి అట్టముక్కలు పేపర్ ముక్కలు గడ్డి పోసలు ఎండిన ఆకులు పోగేసి మంట పెట్టుకుని ఆ చలి మంటల్లో కాసేపు హాయిని పొందడం జరుగుతుంది. ఈ దృశ్యం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖమ్మం ప్రధాన రహదారి గవిచర్ల క్రాస్ రోడ్ వద్ద ఆదివారం ఉదయం కనిపించింది.

# ప్లాటినం జూబ్లీ హై స్కూల్‌లో సైన్స్ ఫెయిర్

**వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 14 (జనం సాక్షి)** : అబ్బనికుంటలోని ప్లాటినం జూబ్లీ హై స్కూల్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ ఐసార్డ్ 2025 డిసెంబర్ ఆదివారం రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సిహెచ్. రవీందర్ ఉదయం వేళ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ ఐన్స్టీ న్ న్యూటన్ లో ఎన్నో ప్రయత్నాల తర్వాత ఆ ప్రయత్నాల నుండి కొత్త విషయాలు నేర్చుకుంటూ నూతన ఆవిష్కరణ చేశారని తెలిపారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఉత్తం చటర్జీ స్వాగత ఉపన్యాసం లో సైన్స్ ఫెయిర్ల నుండి విద్యార్థులు నూతన విషయాలను తెలుసుకొని అభ్యసించాలన్నారు. ఈ ప్రదర్శనలోని థీమ్స్ వాటర్ రిసోర్స్ మేనేజ్మెంట్, వేస్ట్ టు వెల్త్ క్రియేషన్, డిజాస్టర్ మేనేజ్మెంట్, మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్, అగ్రికల్చర్ హెల్త్ కేర్, నేచురల్ రిసోర్సెస్ అండ్ ఇట్స్ మేనేజ్మెంట్, స్పేస్ అండ్ రీసెర్చ్ విభాగంలో జూనియర్స్ , సీనియర్స్ విభాగాలలో ప్రదర్శనలు ప్రదర్శించారు.

ప్రథమ: వైష్ణవి , మనోజ్ఞ సెంట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్, ప్రజ్ఞాపూర్, సిద్దిపేట. ద్వితీయ: సన్నీ ప్లాటినం జూబ్లీహిల్స్ స్కూల్, వరంగల్. తృతీయ: అస్రా , సాదియా అల్ నూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్. ఎల్బీనగర్, వరంగల్. సీనియర్స్ విభాగంలో ప్రథమ: సఫియా సుల్తానా , విస్డం హైస్కూల్. వరంగల్, ద్వితీయ: అదిక్రిత్ , శ్రీరామ్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్. తృతీయ: ఆదిత్య అండ్ రిషిత్ ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లనుఎంపిక చేశారు. జూనియర్ సీనియర్ విభాగంలో కన్సోలేషన్ ప్రైజ్ మనీ 6( ఆరు)గురికి ఇవ్వడం జరిగింది. సాయంత్రం స్వాగత నృత్యంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం. శ్రీరామ చంద్రమూర్తి మాజీ ఇస్రో సైంటిస్ట్ హైదరాబాద్ పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ పేచె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి నైపుణ్యాలను సైన్స్ ఫెయిర్ ద్వారా వెలికితీస్తున్నామని ఇలాంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని నూతన ఆవిష్కరణలు భవిష్యత్తులో చేస్తారని అన్నారు.





# జనవరి 18 వ తేదీన సీఐటీయూ రాష్ట్ర మహాసభలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్14(జనంసాక్షి):** రానున్న జనవరి 18 వ తేదీన మందమర్రిలో సీఐటీయూ యూనియన్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు పట్టణ బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి తెలిపారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని హేళన చేశారు. సీఐటీయూ యూనియన్ కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కొన్ని సంఘాలు తమ యూనియన్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. కార్మికుల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తున్న సీఐటీయూ యూనియన్ రాష్ట్ర మహా సభలకు కార్మికులు ఆర్థిక సహాయసహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, నాయకులు వెంకటేష్,ప్రవీణ్, శ్రీకాంత్, శ్రీధర్, సురేష్, సయ్యద్, అమీర్, కుమారస్వామి, తాజుద్దీన్, రవికాంత్, శరణ్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటాం

- **బిఆర్ఎస్ జిల్లా నాయకుడు అక్కినపల్లి బాలరాజు**
- **గెలిచిన బిఆర్ఎస్ వార్డు సభ్యులకు ఘన సన్మానం**

**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 14 ( జనం సాక్షి )** : గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపు ఓటమిలు సహజ మని, గెలిచినా, ఓడిన బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారాని కి ఎల్లవేళలా కృషి చేస్తూ ముందుంటామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీటీసీ అక్కెనపల్లి బాలరాజు అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామం లో ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త ల సమావేశం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అక్కినపల్లి బాలరాజు మాట్లాడు తూ గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజా తీర్పు ను గౌరవిస్తున్నామని అన్నారు. 12వార్డులలో నాలుగు వార్డులు బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుచుకోవడం జరిగిం



దని అన్నారు. ఓడిన గెలిచిన బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులే మాకు ముఖ్యమని అన్నారు. వారి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మాకు దొరల,భూస్వాముల బలం లేకున్నా ప్రజ బలం ఉందనిఅన్నారు. త్వరలోనే ఉపఎన్నికలు రాబోతున్నా యని, బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే గెలుపొందడం జరుగుతుందన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో జనరల్ ఎన్నికలు కూడా రాబోతున్నాయని అప్పుడు కెసిఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. అనంతరం జిట్టగూడెం గ్రామపంచా యతీ నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచు ను, ఉప సర్పంచ్ ను, వార్డు సభ్యులను, తాటికొండ గ్రామంలో గెలుపొందిన బిఆర్ఎస్ వార్డు సభ్యులను శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిట్టగూ డెం గ్రామ నూతన సర్పంచ్ బానోతు బాలు నాయక్, తాటికొండ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్, కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి మారపాక కవిత మనోహర్,వార్డు సభ్యులు నీల మధు శ్రీనివాస్, కుమా ర్, బొల్లం శోభ, మారపాక అశోక్, నాయకులు మేకల మల్లేశం, జయపాల్ నాయక్, నీల కుమార్, సత్యం, వెంకన్న, కొంబోజు గౌరేష్, మారపాక ప్రశాంత్, అనిల్, సాంబయ్య, ఉబ్బని రాజు, మల్లేష్, బండ సంపత్, కిష్టయ్య, వెంకట్ నర్సు, రవి, శ్రీనివాస్, ప్రవీణ్,అక్కెన పెల్లి ఉప్పలయ్య, పరుశరాములు,గుగులోతు సమ్మన్న, నర్సింహులు, యాదగిరి, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ అబ్జర్వర్ పరిశీలన



**నర్సంపేట డిసెంబర్ 14 ( జనం సాక్షి) :** రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల పరిశీలకులు బాల మాయాదేవి సంగెం, గీసుగొండ, దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గీసుగొండ, సంగెం, నందిగామ, దేశాయిపల్లె, నల్లబెల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గ్రీన్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నల్లబెల్లి మండలంలోని మేడపల్లి గ్రామ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి వున్నారు

# హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మోసం

- **ఎన్నికల ప్రచారం లో మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్**

**మరిపెడ డిసెంబర్ 14 (జనంసాక్షి) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండలంలోని నీలికుర్తి, రేఖ్యా తండా, చిల్లంచర్ల, రాంపురం, బావోజిగూడెం, గిరిపురం,వెంకట్ నాయక్ తండ,తాళ్ళ ఊకల్,తానంచర్ల,అబ్బాయిపాలెం,లచ్చా తండా,ఎడ్జెర్ల, భూక్య తండా,ఉల్లేపెల్లి, లునావత్ తండా,వీరారం,అజ్మీరా తండా, లక్ష్మ తండా,సోమ్లా తండా, తదితరుల గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలివి కాని హామీలు,ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ గద్దెనెక్కిందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలను 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని,మరిపెడ మండలంలో 48 గ్రామ పంచాయతీలలో ఒక్క గ్రామ పంచాయతీకి బీసీ రిజర్వేషన్ కల్పించలేదన్నారు. రైతులకు యూరియా



అందించటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. మాయ మాటలతో మభ్యపెడున్న కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని అన్నారు. రెండేండ్లలో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, ఓడిసిఎంఎస్ మాజీ సర్పంచ్ కుడితి మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామడుగు అచ్యుత్ రావు,మాజీ ఎంపిపి గుగులోత్ వెంకన్న,మాజీ జెడ్పీటీసీ బాల్ని మాణిక్యం,మాజీ వైస్ ఎంపిపి గాదె అశోక్ రెడ్డి,జిల్లా నాయకులు గుగులోత్ రాంబాబు,మాజీ సర్పంచ్ లు గుడిపుడి శ్రీనివాస రావు, చిర్రబోయిన ప్రభాకర్,పద్మ హరి నాయక్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీరా రెడ్డి నాయక్,పిట్టల ధనుంజయ్,దిగజర్ల ముకేష్, మాజీ సర్పంచ్ బానోత్ బిక్కు నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,నీలికుర్తి సర్పంచ్ అభ్యర్థి గాదెగాని నాగన్న, రేఖ్యా తండా సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ కళ్యాణి భాస్కర్, చిల్లంచర్ల సర్పంచ్ అభ్యర్థి గాదె వెంకట్ రెడ్డి,నూక అశోక్,రాంపురం సర్పంచ్ అభ్యర్థి కొమ్ము చంద్ర శేఖర్, మాజీ ఎంపిటిసి కొమ్ము నరేష్,బంధు పరశురాం, రాంపెల్లి రవి, బావోజిగూడెం సర్పంచ్ అభ్యర్థి భూక్య శంకర్, గిరిపురం సర్పంచ్ అభ్యర్థి బానోతు అనురాధ రమేష్, వెంకట్ నాయక్ తండ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ మాలి సూర్య నాయక్,తాళ్ళ ఊకల్ సర్పంచ్ అభ్యర్థి మట్టే శ్రీను అంబేద్కర్, తానంచర్ల సర్పంచ్ అభ్యర్థి సీత అంజి,అబ్బాయిపాలెం సర్పంచ్ అభ్యర్థి బోడ రమేష్, లచ్చా తండా సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ సునీత పాపలాల్, భూక్య తండా సర్పంచ్ అభ్యర్థి బోడ మంగ్ని శంకర్, ఉల్లేపెల్లి సర్పంచ్ అభ్యర్థి నవిల కలమ్మ వెంకన్న, ఎడ్జెర్ల సర్పంచ్ అభ్యర్థి భూక్య వీరన్న,నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

# గూడెంలో గులాబీ జెండా ఎగరాలి

**బడే నాగజ్యోతి బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్**



కొత్తగూడ డిసెంబర్ **14** జనంసాక్షి: మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని తాటివారి వేంపల్లి, మాసంపల్లి గ్రామంలో ఇంకేంటి ప్రచారంలో భాగంగా ములుగు నియోజకవర్గ బి ఆర్ఎస్ ఇంచార్జ్ బడే నాగజ్యోతి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ గుడాలను గ్రామపంచాయతీలుగా తీర్చిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని గ్రామాల అభివృద్ధి కోసమే తండాలను, గుడాలను గ్రామపంచాయతీలుగా చేయడం జరిగిందని మా గూడెంలో మా రాజ్యం కోసం కెసిఆర్ ఎంతో దూర దృష్టితో ఆలోచించి చేయడం జరిగిందని తెలిపారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమి లేదని అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ బుజ్జి సురేష్ నాయకులను భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# చిట్యాల మండల నూతన సర్పంచులు వీరే..

- కాంగ్రెస్16, బిఆర్ఎస్ 8, బిజెపి 1 స్థానాల కైవసం

**చిట్యాల, డిసెంబర్ 14(జనం సాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా చిట్యాల మండలంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఒంటిగంట వరకు 85 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. మండలంలో ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి.ఏలేటి రామయ్య పల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి కొడారి అశోక్, భౌసింగ్ పల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి ఎర్రబెల్లి రాజేశ్వరరావు, చైన్ పాక గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మాంత మనోహర్, ముచినిపర్తి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి ఇంజిలి రాజేందర్, పాషిగడ్డ తండా గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి లావద్య రవీందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే మిగతా 21 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించినట్లు ఎంపీడీవో జయశ్రీ తెలిపారు. మండలంలోని అందుకు తండా లో కాంగ్రెస్ అభ్యర్థి కాసం మాధవి, చల్లగరిగ లో కాంగ్రెస్ అభ్యర్థి సిరిపెల్లి జంపయ్య,చింతకుంట రామయ్య పల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి మటిక సుజాత,దూద్పల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి తరాల ప్రమీల, గిద్దెముత్తారం లో కాంగ్రెస్ అభ్యర్థి బుర్ర చంద్రకళ, గోపాలపురం లో బిజెపి అభ్యర్థి గొర్రె శశి కుమార్, గుంటూరుపల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి గుంటుపల్లి నాగ మల్లేశ్వర రావు,జడల్ పేట లో కాంగ్రెస్ అభ్యర్థి కర్రు లక్ష్మి ప్రతాప్ రెడ్డి,జూకల్ లో బిఆర్ఎస్ అభ్యర్థి ఎలగొండ సంధ్య,కైలాపూర్ లో బిఆర్ఎస్ అభ్యర్థి కొడారి ఓదెలు, కాల్వపెల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి పులి అంజిరెడ్డి,కొత్తపేట లో బిఆర్ఎస్ అభ్యర్థి ఉమ్మనబోయిన పద్మ, లక్ష్మీపూర్ తండా లో బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు స్వప్న, నైన్ పాక లో కాంగ్రెస్ అభ్యర్థి నక్క భాస్కర్, నవాబుపేట లో కాంగ్రెస్ అభ్యర్థి పర్లపెల్లి రవి,రామచంద్రాపురం లో బిఆర్ఎస్ అభ్యర్థి గాజ హేమలత,తిరుమలాపూర్ లో బిఆర్ఎస్ అభ్యర్థి జన్నె సురేష్, వర్కోల్పల్లి లో బిఆర్ఎస్ అభ్యర్థి పాషం పుష్పలత,వెంచరామి లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసు రమ, ఒడితల లో కాంగ్రెస్ అభ్యర్థి బండి భగవాన్ విజయం సాధించినట్లు ఎంపీడీవో జయశ్రీ తెలిపారు.కాగా గ్రామపంచాయతీ వివరాలు తెలియవలసి ఉన్నది.



## కైలాపూర్ గ్రామ సర్పంచ్‌గా కొడారి ఓదేలు



**చిట్యాల, డిసెంబర్ 13( జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని కైలాపూర్ గ్రామ సర్పంచిగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొడారి ఓదెలు గెలుపొందారు. అనంతరం ఓదెలు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఉప సర్పంచ్ గా చింతల లక్ష్మి సదానందం గెలుపొందినట్లు ఎంపీడీవో జయశ్రీ తెలిపారు.

## పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా

**పరకాల, డిసెంబర్ 14 (జనం సాక్షి):** పరకాల నియోజకవర్గంలో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడతలో భాగంగా పరకాల రూరల్ మండలంలోని గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం చూపింది. మొత్తం పది గ్రామ పంచాయతీలకు గాను ఆరు గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించగా, మూడు పంచాయతీల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు. మండలంలోని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు వెంకటాపూర్ గ్రామంలో దుగ్యాల రాజేశ్వరరావు, మల్లక్క పేట దొమ్మటి కవిత, పోచారం గ్రామంలో మధుకర్, వెల్లంపల్లి లో మచ్చ మహేందర్, పైడిపల్లిలో బొచ్చు రమేష్, పోచారం గ్రామంలో పెంతాల మధుకర్ విజయం సాధించారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఆలియాబాద్ గ్రామంలో శాతరాసి సనత్ కుమార్, హైబోత్ పల్లి గ్రామంలో కాసగాని సంపత్, లక్ష్మీపురం గ్రామంలో పల్లెబోయిన గీతారాణి విజయం సాధించారు.

## ఎమ్మెల్యే కడియంను కలిసిన ఫతేపూర్ సర్పంచ్, నూతన పాలకవర్గం

**సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే**



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 14 ( జనం సాక్షి ) :** మొదటివిడతలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే కడియం శ్రీహరి బలపరి చిన అభ్యర్థి గుగులోతు లక్ష్మీ ఉమ్లా నాయక్ గెలుపొం దడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కా బడిన గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మీ ఉమ్లనాయక్, ఉప సర్పంచ్ రంగమ్మ, వార్డు మెంబర్లు బాలరాజు, మౌనిక, లక్ష్మీ, శాంతమ్మ,మహేందర్ ఆదివారంచిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను మర్యాద పూర్వకంగా కలిశా రు.ఈసందర్భంగా నూతనంగా ఎన్నికకాబడినసర్పంచ్ గుగులోతు లక్ష్మీఉమ్ల నాయక్,ఉపసర్పంచ్ రంగమ్మ, వార్డు మెంబర్లు బాల రాజు, మౌనిక, లక్ష్మీ, శాంతమ్మ, మహేందర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ నూత నంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పథకా లను ప్రజలకుఅందజేస్తూ గ్రామ అభివృద్ధిలో భాగస్వా ములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, గ్రామశాఖ అధ్యక్షుడు గుగులోతు రమేష్, మాజీ సర్పంచ్ బానోత్ రుప్లా నాయక్,మాజీ ఎంపీటీసీ రవి, హుస్సేన్,బిక్షపతి, సురే ష్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగర మండలంలో కాంగ్రెస్ పార్టీదే జోరు



**పెద్దవంగర డిసెంబర్ 14(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండో విడత లో మండలంలో 26 సర్పంచ్ వార్డు సభ్యులు 192 ఏకగ్రీవమైన 6 సర్పంచ్ లు మిగిలిన 20 సర్పంచ్ ఆదివారం పోలింగ్ జరిగింది. 6 సర్పంచ్ విజేతలు బి ఆర్ ఎస్ పార్టీకి 1,కానువాయిగూడెం, కాసాని హరీష్ 2,పోచంపల్లి, కుందూరు వెంకన్న,3,రాజమౌన్సింగ్ తండా, గుగులోతు పటేల్ 4, వద్దేకొత్తపల్లి,దంతలపల్లి పరుశు రాములు 5,ఆర్ కే తండా,బానోత్ యమున, 6,రామచంద్రు తండ్రి, పనుగోతు కవిత,కాంగ్రెస్ గెలిచిన 19 స్థానాలు 7,పెద్దవంగర ముద్దసాని పారిజాత సురేష్, 8,అవుతాపురం తోటకూరి శ్రీనివాస్, 9,ఉప్పరగూడెం దుంపల శ్రీదేవి శ్యామ్,10,గంట్ల కుంట పాయిలి యాక లక్ష్మి సోమన్న,11,పడమటి తండా,ధరవత్ సామి, రమేష్,12, కోరిపల్లి రంగు మురళి, 13,పోచారం శ్యాంసుందర్ రెడ్డి, 14,బొమ్మకల్ కొడకంటి యాకయ్య, 15,చిట్యాల ఈదురు బుచ్చమ్మ, 16, చిన్నావంగర ముస్కు పూలమ్మ, 17,ఎల్బీ తండా జాటోత్ పరమేష్, 18,బీసీ తండా ధరవత్ రమేష్, 19,బావోజీ తండా జాటోత్ దేవా, వీరు విజయతలగా నిలిచారు.. ఎలక్షన్ అధికారి ధ్రువీకరణ పత్రం అందజేశారు.

## పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు..



హనుమకొండ ప్రతి నిధి డిసెంబర్ 14 (జనం సాక్షి) :హనుమకొండ జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు ఆదివారం పరిశీలించారు. హసన్ పర్తి మండలం నాగారం, ఐనవోలు మండలం పంథిని, పున్నేలు, ఐనవోలు పరకాల మండలం నాగారం పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ జరుగుతుండగా జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు పరిశీలించారు. అదేవిధంగా పరకాల మండలం నాగారంలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, డిసిఒ సంజీవరెడ్డి, తహసిల్దార్లు కిరణ్ కుమార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవోలు సుమనవాణి, నర్మద పాల్గొన్నారు.

## కళ్యాణ మండప నిర్మాణం కోసం 50 వేలు విరాళం



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 13 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ఉన్నటువంటి కళ్యాణ మండప నిర్మాణం కోసం ఊకంటి మాధవి లత– నర్సిం హా రెడ్డి తమ పుట్టిన ఊరిలో ఉన్న గుడికీ సహాయం రూపుకంగా 50,116 రూపాయలు అందజేశారు. తమ వంతుగా వారికి తెలిసిన వారితో సహాయ రూపకంగా ఇస్తానని దేవాలయ కమిటీ చైర్మన్ కి హామీ ఇవ్వడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ వారి కుటుంబానికి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవా దాలు తెలిపారు. అదేవిధంగా స్వర్గీయ సౌమిత్రి రంగాచార్యుల కుమా రులు సౌమిత్రి లక్ష్మణా చార్యులు, సౌమిత్రి రామాచా ర్యులు,కూతురు అల్లుడు వకులమాలరాఘవాచార్యు లు కలిసి కళ్యాణ మండప నిర్మాణం కోసం 1లక్ష 116 రూపాయలు వీరాళం అందజేశారు.అదేవిధంగా గ్రామ పురోహితుడు జీడికంటి అరుణాచార్యులు 10 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. విరాళాలు అందజేసిన దాతలకు ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.

## రెండో విడత ఎన్నికల్లో దుగ్గొండి సర్పంచులు వీరే..

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 14(జనంసాక్షి):** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో దుగ్గొండి మండలం 34 సర్పంచుల గాను 33 గ్రామ పంచాయతీలకు గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 21 మంది ఆదివారం జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు. గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చాపల బండ అల్లాటి ప్రభు, దేశాయిపల్లి భాగ్య ఉత్తరేణి, గిర్ని బావి పెండ్లి వెంకటేశ్వర్లు ,మల్లంపల్లి బూర రాధిక, మద్దునూర్ పసుల సునంద, నారాయణ తండ అజ్మీర్ నిర్మల (ఏకగ్రీవం)తొగర్రాయి రాసరమ చేరాలు, శివాజీ నగర్ సుకినె నాగరాజు, రాజ్య తండా అజ్మీర రజిత తిరుపతి, లక్ష్మీపురం కన్నం అలియా చిరంజీవి, కేశవాపురం బాధరాగని రమ, మైసంపల్లి వేముల ఇంద్ర దేవ్, బికాజి పల్లి బండారి రమేష్, చలపర్తి కోటగిరి భాస్కర్, రేకంపల్లి కొలుగూరి సుజాత, అడవి రంగాపురం బుర్రి రాంబాబు, గుడ్డేలుగులపల్లి జంగిలి రాజు, మర్రిపల్లి డాగం సుజాత సుధాకర్, వెంకటాపురం పొగాకు శోభారాణి, గుడి మహేశ్వరం కురస్ తోట స్వప్న, తిమ్మంపేట కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐఎంఎల్ అభ్యర్థి మోడం శ్రీలత మల్లేష్, మహ్మదాపురం గోగుల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు నాచినాపల్లి పెండ్యాల రాజు, దుగ్గొండి కామిశెట్టి ప్రశాంత్, పీజీ తండా లౌద్య చంద్రశేఖర్, బొబ్బరోనిపల్లి శంకేశి కమలాకర్, స్వామి రావు పల్లె తప్పేట చిరంజీవి, బంధం పల్లి పల్లం శ్రవణ్ కుమార్, గోపాలపురం కట్కూరి కోమలా వీరారెడ్డి, మధిర పరుపాటి పద్మ, రెబలె జరుపుల భాస్కర్, పొనకల్ బొమ్మగాని వెంకటేశ్వర్లు నాచినాపల్లి పెండ్యాల రాజు టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు.